క్లుప్తంగా

ఘనంగా ముగ్గుల పోటీలు



విజేతకి బహుమతి అందిస్తున్న నిర్వాహకులు

ఏన్కూరు: సంక్రాంతిని పురస్కరించుకోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారాహి బాల భగవద్గీత సేవా వాహిని ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ, చిత్రలేఖనం, కరాటే పోటీలు, యోగా, భరతనాట్యం ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన పావని, శ్వేత, ఇందుకు బహుమతులు అందజేయగా, ఖమ్మంకు చెందిన మనోజ్ఞ భరత నాట్యం అలరించింది. ప్రభుత్వ వైద్యాధికారి మౌనిక, అర్చకులు రాంబాబుతో పాటు తమ్మన మురళి, బి.నర్సింహారావు, శివ, వైదేహి, జ్యోతి, చైతన్య పాల్గొన్నారు.

ముగ్గులు, క్రికెట్ పోటీలు..

ముదిగొండ: మండలంలోని మేడేపల్లిలో సామినేని ఉపేంద్రయ్య జ్ఞాపకార్థం ముగ్గులు, క్రికెట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మాజీ ఎంపీపీ హరిప్రసాద్, నాగలక్ష్మి, రమేష్, నాయకులు పాల్గొన్నారు.

గొబ్బెమ్మలు పంపిణీ

సత్తుపల్లిటౌన్: పట్టణానికి చెందిన కొత్తూరు లీలాజ్యోతి ఆధ్వర్యంలో ఇంటింటికి గొబ్బెమ్మలను సోమవారం పంపిణీ చేశారు. పెద్ద వంతెన వద్ద గల శ్రీలక్ష్మి గణపతి ఆలయంలోని గోశాలలో వీటిని అందజేశారు. కార్యక్రమంలో శ్యామల, లక్ష్మిప్రియ, జ్యోతి, బేబీ సులోచన, సరోజిని, రమా, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలూ ముఖ్యమే

కొణిజర్ల: యవతకు చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమేనని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు షేక్.ఖాసీమ్, చల్లా ఉపేందర్ తెలిపారు. మండలంలోని సాలెబంజరలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పీవైఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పఠాన్ ఖాసీమ్ ఖాన్, లచ్చన్న, రాజు, రమేష్, సైదా, ప్రవీణ్, ఈశ్వర్, శివ, బాలరాజు, రాజేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిన ఉల్లాసం..

ఎర్రుపాలెం: క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని కిండ్లీ రూరల్ వెల్ఫేర్ సొసైటీ చైర్ పర్సన్ వి.అనూష అన్నారు. సోమవారం మండలంలోని బంజర గ్రామంలో వివేకనంద జయంతి సందర్భంగా యువజన వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువతీ యువకులకు డిబైట్, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు సత్యనారాయణ, కనకవెల్లి పుల్లారెడ్డి, బెజ్జం రమేష్, నాగరాజు, వేమిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వైరారూరల్: మండలంలోని రెబ్బవరం జెడ్పీ హెచ్ఎస్‌లో 1999 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకొని బాగోగులు తెలుసుకున్నారు. అలనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుత్తా నాగరాజు, తూము సుధాకర్, కవిత, రజిని, వెంకటలక్ష్మి, ఖాసీం, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మల్లు నందిని, తదితరులు

మధిర: మధిర పట్టణానికి చెందిన భరత్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత, మధిర సేవాసమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంబోతుకు కన్నీటి వీడ్కోలు

తల్లాడ: మండలంలోని మల్లవరం గ్రామంలో సోమవారం ఆంబోతు మృతి చెందింది. దీంతో గ్రామస్తులు ఆంబోతును ట్రాక్టర్‌పై ఊరేగింపు నిర్వహించగా.. పసుపు, కుంకమతో పూజలు చేసి, కొబ్బరికాయ కొట్టి కన్నీటి వీడ్కోలు పలికి అంత్యక్రియలు నిర్వహించారు.



సత్తుపల్లిటౌన్: భోగిమంటల వద్ద యువకులు

భోగభాగ్యాల 'భోగి'

భోగి పండుగను ప్రతీ ఇంట ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో తెల్లవారు జామునే భోగి మంటలు వేసి.. దాని చుట్టూ తిరుగుతూ సందడి చేశారు. మహిళలు ఇంటి ముంగిట రంగవల్లికలను చూడచక్కగా తీర్చిదిద్ది.. గొబ్బెమ్మలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులపై భోగి(రేగు) పండ్లు పోసి దీవించారు. పందెం రాయుళ్లు దగ్గరలోని పందెం స్థావరాలకు చేరుకుని తిలకించారు. సంక్రాంతి సందర్భంగా పలుచోట్ల ముగ్గుల పోటీలు, భరతనాట్యం ప్రదర్శన నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

– సాక్షి నెట్‌వర్క్

- వాడవాడలా సంబురాలు
- రంగవల్లులు, గొబ్బెమ్మల అలంకరణలతో పోటాపోటీ
- చిన్నారులకు భోగిపళ్లతో ఆశీర్వాదం
- నారీమణులకు ముగ్గుల పోటీలు బహుమతుల ప్రదానం



తల్లాడ: భోగి మంట చుట్టూ తిరుగుతున్న మహిళలు



వైరా : సుందరయ్యనగర్‌లో భోగి పళ్లతో చిన్నారిని దీవిస్తున్న దృశ్యం



మధిర: భోగి పళ్లు పోస్తున్న మధిర స్విమ్మర్స్



సత్తుపల్లిలో..



ముదిగొండ: అమ్మపేటలో కృష్ణుడి ఆలయం వద్ద..



సత్తుపల్లిటౌన్ బైపాస్‌రోడ్డులో..



కొణిజర్ల: తనికెళ్లలో..



కారేపల్లిలో ముగ్గుల పోటీలు..



కొణిజర్ల: పల్లిపాడులో ముగ్గులు వేస్తున్న మహిళలు



ఏన్కూరు: ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం



వైరారూరల్: స్టేజీపినపాకలో..



వైరాలో భోగి మంటలు వేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

రాష్ట్రంలో వైద్యరంగానికి పెద్దపేట



మధిరలో ఆస్పత్రిని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

మధిర: రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా వైద్యరంగానికి పెద్దపేట వేశామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మధిరలో ఏకేఆర్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10లక్షలకు పెంచామని తెలిపారు. కాగా, మధిరలో ఆస్పత్రి ఏర్పాటుచేసిన వైద్యులు పేదల ఆరోగ్యానికి అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏకేఆర్ ఆస్పత్రి బాధ్యులు డాక్టర్ ఏ.కొండలరావు, లలితసుధ, వైభవ్, సౌజన్య, డాక్టర్ సాహితి, జైకేతన్, మహీధర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

మండలంలోని సిరిపురం, వంగవీడు, నక్కలగరుబుల్లో సీసీ రోడ్లు నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి రూ.కోట్లలో నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ ప్రారంభం..

బోనకల్: మండలంలోని బ్రాహ్మణపల్లిలో పెట్రోల్ బంక్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పైడిపల్లి కిశోర్, ఏమూన్, వాసిరెడ్డి రామనాథం, గాలి దుర్గారావు, కర్నాటి కోటి, చేబ్రోలు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న మౌనిక

బోనకల్: బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక కోరారు. మండల కేంద్రంలో సోమవారం పార్టీ సమావేశం బోళ్ల బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సురేష్, రవి, పాపారావు, పరుశురాం పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయండి

ఏన్కూరు: ఈ నెల 16న మండల కేంద్రంలో జరిగే మందకృష్ణమాదిగ సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యంగల నరేష్ మాదిగ పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక ఠాగూర్ కల్యాణ మండపంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మందాకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వచ్చేనెల 7న హైదరాబాద్‌లో మాదిగలతో చేపట్టబోయే లక్షడప్పులు, వేయ్యిగొంతులు సభను జయప్రదం చేయడానికి జిల్లా వ్యాప్తంగా సభలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు 16న నిర్వహించే ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వెంకటేశ్వరావు మాదిగ, వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు అంజయ్య మాదిగ, మండల అధ్యక్షుడు వీరయ్య మాదిగ పాల్గొన్నారు.

కాలువ బాగుకు కదిలారు..



తెలగవరం మైనర్ కాలువ వద్ద రైతులు (ఫైల్)



మరమ్మతుల అనంతరం..

తల్లాడ: ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా రైతులు చేయి చేయి కలిపి స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ పంట కాలువను బాగు చేసుకున్నారు. తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో సోమవారం సిరిపురం మేజర్ పరిధిలోని తెలగవరం మైనర్ కాలువలో పూడిక తీయించి, చెట్లను తొలగించారు. గుర్రపు డెక్క, తూటికాడతో కాలువ మొత్తం పేరుకుపోవడంతో నీటి సరఫరాకు ఆటంకం కలిగింది. ఈ విషయమై పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిపినా ఫలితం లేకపోవడంతో వారే కిలోమీటరు పొడవు కాలువను బాగుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుధాకర్, కిషోర్, మల్లిఖార్జున్, రైతులు పాల్గొన్నారు.

'వెయిట్ లిఫ్టింగ్'లో మధిర యువకుడి ప్రతిభ



ప్రథమ స్థానం సాధించిన యశ్వంత్

మధిర: వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మధిర పట్టణానికి చెందిన గద్దల యశ్వంత్ తన ప్రతిభను కనబరిచాడు. సూర్యాపేట వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడలో సోమవారం నిర్వహించిన ఓపెన్ తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 110 కేజీల విభాగంలో యశ్వంత్ ప్రథమ స్థానం సాధించాడు.

టీడీపీలో చేరిక

ఎర్రుపాలెం: టీడీపీలోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. మామునూరు గ్రామంలోని పలు పార్టీల కుటుంబాలు ఆదివారం టీడీపీలో చేరారు. వారందరికీ పార్టీ పార్లమెంట్ కమిటీ అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం, మండల కమిటీ అధ్యక్షుడు సామేలు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు రవి, కృష్ణారావు, సత్యనారాయణ, వెంకటేశ్వరరెడ్డి, మోహన్ రావు, నాగిరెడ్డి, రామారావు, మరియదాస్, చక్రపాణి తదితరులు ఉన్నారు.

మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మృతిపై సంతాపం

ఎర్రుపాలెం: మండలంలోని కొత్తపాలెంకు చెందిన మధిర మార్కెట్ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు కొట్టె రామయ్య(75) ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తదితరులు సోమవారం ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించారు. వివిధ పార్టీల నాయకులు డాక్టర్ రామనాథం, చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

మందా జగన్నాథం సేవలు మరువలేనివి

మధిర: మాజీ పార్లమెంట్ సభ్యుడు మందా జగన్నాథం సేవలు మరువలేనివని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ తెలిపారు. స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో సోమవారం మందా జగన్నాథం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను మాదిగ, మండల అధ్యక్షుడు రాజా, నాయకులు కిషోర్, రాజారత్నం మాదిగ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవి కల్యాణం



కల్లూరు: గోదాదేవి, రంగనాథస్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు



చింతకాని: శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో కల్యాణం చేస్తున్న అర్చకుడు శ్రీనివాసాచార్యులు

చింతకాని: మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయ ఆవరణలో సోమవారం శ్రీ చెన్నకేశవస్వామి, గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు ఫణిహారం శ్రీనివాసాచార్యులు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవంలో భాగంగా స్వామికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం అనంతరం మాంగల్యధారణతో కల్యాణాన్ని వైభంగా నిర్వహించగా.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా దేవాలయ పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా యండవల్లి శ్రీనివాసరావుతో పాటు మరో ఏడుగురు పాలకవర్గ సభ్యులకు ఆలయ ఈఓ రామకోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించి మాట్లాడారు. ఖమ్మం జిల్లాలోనే అత్యధిక ఆలయ భూములు కల్గిన రెండో దేవాలయంగా ఉన్నటువంటి శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా ఆలయంలో నూతన పాలకవర్గ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు గోపి కృష్ణమాచార్యులు, శ్రీనివాసచార్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సిద్దెల నాగరాజు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శ్రీపార్థసారథి, సీతారామచంద్రస్వామి మందిరాల్లో..

సత్తుపల్లిటౌన్/సత్తుపల్లిరూరల్: పట్టణంలోని శ్రీగీతాజ్ఞాన మందిరంలో గల శ్రీపార్థసారథి స్వామి ఆలయంలో వేద పండితుడు గిరిధరాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ పూజలు నిర్వహించారు. అదే విధంగా రేజర్ల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రముఖ ప్రవచన కర్త ఉపన్యాసరత్న శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి ఆధ్వర్యంలో కల్యాణమహోత్సవం ఘనంగా జరిగింది. మొదట అమ్మవారికి సారె తీసుకొని కోలాట బృందంతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు చైతన్య, ఆలయ నిర్వాహకులు వెంకటేశ్వరరావు, వెంకటనరయ్య, రాజా, పురుషోత్తం, రామానుజాచార్యులు, విశ్వేశ్వరరావు, లీలాకృష్ణ, సత్యవతి, పుష్పావతి, చక్రధర్, శంకర్‌రావు, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, రాఘవయ్య, భాస్కర్ రావు, శారద పాల్గొన్నారు.

శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో..

కల్లూరు: కల్లూరు పట్టణంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు సౌమిత్రి రామాచార్యులు ఆధ్వర్యంలో గోదాదేవి కల్యాణ మహోత్సవం సంప్రదాయబద్ధంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఈఓ సూర్యప్రకాశరావు, ఆలయ మాజీ చైర్మన్ శ్రీనివాసరావు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో..

ముదిగొండ: మండలంలోని ముత్తారంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో.. అర్చకులు బొర్రా వాసుదేవాచార్యులు, శ్రీనివాసాచార్యులు గోదాదేవి కల్యాణమహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. బాణాపురంలోని రామాలయంలో అర్చకుడు గుంటూరు పద్మనాభాచార్యులు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సీఎం పీఆర్ఓ వనం జ్వాలా నరసింహారావు, వనం వెంకటనాగేశ్వర రావు, దేవాలయ చైర్మన్ జీవన్‌బాబు, నరహరి, వీరభద్రం, శ్రీనివాస్, అమ్మయ్య, సూర్యప్రకాష్, హనుమంతరావు, అజయ్‌లు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయంలో..

ఏన్కూరు: మండల పరిధిలోని గార్లఒడ్డు శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయంలో గోదాదేవి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ శేషయ్య, వేణుగోపాల ఆచార్యులు, నాగరాజు ఆచార్యులు పాల్గొన్నారు.



ఏన్కూరు: గార్లఒడ్డులో..



ముదిగొండ: సీతారామచంద్రస్వామి దేవస్థానంలో..

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న నాయకులు

కొణిజర్ల: మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ మహిళా జిల్లా కార్యదర్శి దర్మసోత్ సౌందర్య సోమవారం పంపిణీ చేశారు. 5 మందికి సుమారు రూ. 1.38 లక్షల చెక్కులు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోటేష్, రాజా, వంశీ, నాగార్జున, మంగతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేరేడ గ్రామంలో..

చింతకాని: మండలంలోని నేరేడ గ్రామంలో లబ్ధిదారులకు భట్టి విక్రమార్క సిఫారస్సుతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు సోమవారం పంపిణీ చేశారు. ముగ్గురికి సుమారు రూ. 1,23లక్షల చెక్కులు అందించారు. నాయకులు గోవిందరావు, నాగార్జున్, చిన్నప్ప, అఫ్జల్, వీరభద్రం, రమేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల వితరణ



నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఎర్రుపాలెం: మండలంలోని రామన్నపాలెం గ్రామానికి చెందిన కొత్తపల్లి సుధీర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 1993వ బ్యాచ్‌కు చెందిన పదో తరగతి స్నేహితులు రూ.65 వేలను ఆర్థిక సాయంగా అందించారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. తమను ఆదుకున్న పూర్వ విద్యార్థులకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోగిరెడ్డి కృష్ణారెడ్డి, శివారెడ్డి, వీరయ్య, పి.రామారావు తదితరులు ఉన్నారు.

ఆలయంలో అన్నదానం

కల్లూరురూరల్: మండలంలోని చిన్నకోరుకొండిలో గల లూర్దుమాత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలువురు మత గురువులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మత గురువులు జయరాజు, జోజి బాబు, లూర్దు సంఘస్తులు, ఉపదేశకులు, కన్య స్త్రీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్కెట్ కొత్త విధానాన్ని ఉపసంహరించుకోవాలి



ముసాయిదా ప్రతులు దహనం చేస్తున్న రైతు సంఘం నాయకులు

వైరా: కేంద్ర ప్రభుత్వం తక్షణమే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం వైరాలో రైతుసంఘం ఆధ్వర్యంలో ముసాయిదా ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 50 రోజులుగా రైతు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ నిరాహార దీక్ష చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆయన ప్రాణాలకు హాని కలిగితే కేంద్రం పూర్తి బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సమత, రామకృష్ణ, నాగేశ్వరరావు, నరసింహాచారి, మధు, కృష్ణవేణి, ప్రసాద్, రాజేష్, కృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతు సంఘం నిరసన..

ముదిగొండ: రైతుల సమస్యలపై పంజాబ్ సరిహద్దుల్లో దీక్ష చేపట్టిన నేత దల్లేవాల్‌కు మద్దతుగా ముదిగొండ ప్రధాన సెంటర్‌లో సోమవారం తెలంగాణ రైతు సంఘం, కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, జిల్లా నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఉపేందర్, బాస్కర్‌రావు, రైతు సంఘం కిసాన్ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.